# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 22 ఏప్రిల్ , 2025 | పేజీలు :08


## చిరు వ్యాపారాల ఫీజు టెండర్ లేకుండా వసూళ్లు



**ప్రజాపక్షం/బైంసా:** బైంసా మున్సిపల్ అధికారులు టెండర్ లేకుండానే ప్రతి రోజు చిరు వ్యాపారులు చేసుకునే వారి నుంచి ఫీజు వసూలు చేస్తున్నారని కలెక్టర్ అభిలాష అభినవ్ కు బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.సోమ వారం బైంసా లో ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన కలెక్టర్ కు బిజెపి పట్టణ అధ్యక్షుడు మల్లేశ్వర్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.బైంసా పట్టణంలో ప్రతి రోజు చిరు వ్యాపారుల నుంచి ఫీజులు రూ.5 వేల వరకు వసులవుతున్నాయని,నెలకు రూ.1.50 లక్షల వరకు ఆదాయం వస్తున్నదన్నారు.అయితే ఒకే వర్గానికి చెందిన చిరు వ్యాపారుల నుంచి అధికారులు వసూలు చేస్తున్నారన్నారు.దింతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని పేర్కొన్నారు.గత మార్చి నెలలో టెండర్ ప్రక్రియ ముగిసిన ..ఇంకా వసూలు చేస్తున్నారని ,కొత్తగా టెండరు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్పందించిన కలెక్టర్ మున్సిపల కమిషనర్ తో మాట్లాడి టెండర్ వేసేలా చర్యలు తీసుకుంటానని హామిచ్చారు.

# కిసాన్ మేళా వేదికగా నిజామాబాద్‌కు హామీల వర్షం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** డ్రిప్ వ్యవసాయం చేసే రైతులందరికి ఏడడిగితే అది నిజామాబాద్ జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి అందజేస్తాం... అని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. సోమవారం ప్రారంభమైన కిసాన్ మేళా సందర్భంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు నిజామాబాద్ పట్ల హామీల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రం అందరి కోరిక మేరకు జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు అని అన్నారు. రాష్ట్రంలో ఆర్థికపరంగా ప్రభుత్వానికి కష్టం ఉన్నా రైతుల కొరకు 33 వేల కోట్ల రుణమాఫీని రైతుల ఖాతాల్లో వేశాం అన్నారు. త్వరలోనే రైతు భరోసా ఇస్తామన్నారు. వడగండ్ల వానలు తదితర కారణాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం కూడా త్వరలోనే అందజేస్తామని అన్నారు. రైతు మహోత్సవం ఏర్పాటైన కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకోండి.. రైతులు శాస్త్రవేత్తల సూచనలకను గుణంగా సాగుచేయండి అన్నారు. ఆయిల్ ఫాం పంట వేయండి... ప్రభుత్వ సహకారం ఉంటుంది, 24 గంటల్లో కొని 24 గంటల్లో డబ్బులు మీ ఖాతాల్లో వేయిస్తామని అన్నారు. ఆదాయం ఉన్న పంటలను పండించండి. ప్రకృతి, క్రిమికీటకాలు వంటి వాటి నుండి రైతులను ఆదుకోవటానికి ప్రభుత్వం శాశ్వత కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ నియోజక వర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి, ఏనుగు రవిందర్ రెడ్డి, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## లారీల కొరతపై కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై పదిరోజులు గడుస్తున్న కొనుగోలు కేంద్రాల నుండి 20శాతం ధాన్యం కూడా గోదాముల్లో చేరలేదని, లారీల కొరత తీవ్రంగా ఉందని వెంటనే జిల్లా కలెక్టర్ దీనిపై చొరవ తీసుకుని కొనుగోలు కేంద్రాల సందర్శన చేసి ధాన్యం సరఫరాకు కావాల్సిన లారీలను వెంటనే కొనుగోలు కేంద్రాలకు పంపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. సోమవారం సిపిఐ తంగళ్లపల్లి మండల శాఖ సమావేశం నిర్వహించారు. అనంతరం సిపిఐ నాయకులతో కలిసి ఐకెపి సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడారు. రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి తేమ శాతం కోసం ధాన్యాన్ని ఆరబోసారని, లారీల కొరతతో ధాన్యాన్ని తీసుకుపోవడం లేదని అన్నారు. రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని ఐకెపి సెంటర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందుతుందని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టినప్పటికి ప్రభుత్వం త్వరగా కొనుగోలు చేయలేకపోవడం మూలంగా వర్షాలకు భయపడి దళారీలకు రైతులు 1800 బహిరంగంగా అమ్ముకుని రైతాంగం ఒక్కొక్క క్వింటాళుకు 520 రూ.లు చొప్పున నష్టపోతున్నారని ఆరోపించారు.

కోట్లాది రూ.లు మధ్య దళారీలు దోచుకు తింటున్నారన్నారు. ఈ వైఫల్యానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. రైతు పండించిన పంటకు 500 రూ.లు చొప్పున బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఐకెపి కొనుగోలు కేంద్రాల ద్వారానే కొన్నటువంటి ధాన్యానికి మాత్రమే 500 రూ.లు బోనస్ ఇస్తామని చెప్పడం అంటేనే దళారీలకు ప్రభుత్వం అనుకూలంగా ఉందని చెప్పవచ్చని అన్నారు. ఈ సమావేశంలో నరేందర్, బాలరాజు, శంకర్, ఆనంద్, బాలయ్య, బాలమల్లు, గోపాల్, నర్సింలు, రాజేందర్, రమేష్, నాగయ్య, నాగేందర్, ఇస్తార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/గంగాధర:** గూడు లేని నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడం కోసమే ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో లబ్దిదారులు అవుదుర్తి కళాకిషన్, అవుదుర్తి కళ్యాణి ఎల్లయ్య, బాలగోని భాగ్య గంగయ్య, కనుకుంట్ల మహిత రాజశేఖర్, గూడెపు లక్ష్మి రాజయ్య, తీగల మాధవి రాజశేఖర్, ఎలగందుల భాగ్యలు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా గంగాధర మండలం కురిక్యాల గ్రామాన్ని ఎంపిక చేసినట్లు, గ్రామంలో అర్హులైన వారికి వంద శాతం ఇండ్లను అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత ఆర్థిక సహాయం లక్ష రూపాయలు ప్రభుత్వం లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, ఎంపిడివో దమ్మని రాము, పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులున్నారు.



## జర్నలిస్ట్ వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం / కాసిపేట :** మంచిర్యాల జిల్లా నెన్నెల మండలానికి చెందిన జర్నలిస్ట్ వెంకటేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి తోటి జర్నలిస్టులు సోమవారం ఆర్థిక సహాయం అందించారు. మన తెలంగాణ పత్రికా కుటుంబం సేకరించిన రూ. 10,000 నగదును తమ వంతు సాయంగా అందజేశారు. భవిష్యత్తులోనూ కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్ :** ఎల్కపల్లి ఉప కేంద్రంలో నిర్వహించనున్న మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు అధికారులు తెలిపారు. బెజ్జూర్ మండలంలోని ఎల్కపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. పెంచికల్పేట్ మండల పరిధిలోని గ్రామాల వినియోగదారులు సహకరించాల్సిందిగా లైన్ ఇన్‌స్పెక్టర్ కిషన్ కోరారు. ఈ మేరకు విద్యుత్ శాఖ ఎఇ అంజల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాపక్షం/ మందమర్రి : మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య సమస్యలపై అర్జీలు సమర్పించిన 25 మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు పంపిణీ చేశారు. ప్రమాదవశాత్తు గాయపడిన సీనియర్ జర్నలిస్ట్ నజీర్ హుస్సేన్‌కు కూడా ఈ సందర్భంగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్, మండ తిరుమల్, రాచర్ల గణేష్, రాయబారపు కిరణ్, సొత్కు ఉదయ్ పాల్గొన్నారు.

# చింతల మానేపల్లిలో భూభారతి అవగాహన సదస్సు

### తహసీల్దార్ మునవర్ షరీఫ్

**ప్రజాపక్షం/ చింతలమానేపల్లి :** మండలంలోని బాలాజీ అనుకోడ రైతు వేదికలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు భూ భారతి అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల తహసీల్దార్ మునవర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతిపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, సబ్ కలెక్టర్, ఎంఎల్‌సి, ఎమ్ఎల్ఎ హాజరవుతారని చెప్పారు. అంతేకాక, రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రావు కూడా సమావేశానికి రావచ్చని పేర్కొన్నారు. సభను విజయవంతం చేయడంలో భాగంగా ఎంపిడిఓ, మాజీ ఎంపిపి, మాజీ జెడ్‌పిటిసి, మాజీ కోఆప్షన్ మెంబర్లు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, పాత్రికేయులు, పోలీసు అధికారులు, మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తహసీల్దార్ కోరారు

# రాజీవ యువవికాసం దరఖాస్తుల పకబ్బందీగా పరిశీలించాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్..



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు,బ్యాంకర్లతో ఆయన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,మండల స్థాయిలో దరఖాస్తులను ఎంపీడివోలు,బ్యాంకు అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించాలన్నారు.మొదట ప్రాధాన్యతగా మహిళలు,వికలాంగులను,లబ్దిదారులకు రుణం మంజూరు చేసే ముందు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలన్నారు.ఒకే గ్రామంలో ఎక్కువమంది ఒకే రకమైన యూనిట్లు పెట్టే పరిస్థితి లేకుండా చూడాలన్నారు.ఇదివల్ల వ్యాపారంలో పోటీ పెరిగి నష్టాలు వస్తాయన్నారు.సరైన లబ్ధిదారుల ఎంపికకు పారదర్శకత పాటించాలన్నారు.ఎంపికైనా యూనిట్లకు సంబంధించిన గ్రౌండింగ్ పూర్తయిందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని,ఏవైనా సందేహాలుంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్,ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్,డిడిఎం,నాబార్డ్ వీరభద్రుడు,సంక్షేమ శాఖ అధికారులు,ఎంపీడీవోలు మున్సిపల కమిషనర్లు బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాయిని కన్నయ్య కుటుంబానికి న్యాయం చేయాలి

### ఆదివాసీల నిరసన, రోడ్డుపై బైఠాయింపు



**ప్రజాపక్షం / దండేపల్లి :** నాయిని కన్నయ్య మృతికి కారకులైన వారిని ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం కింద శిక్షించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె అబ్దుల్లా డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మాకులపేట గ్రామ పంచాయతీలోని రాముని గూడెంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. నాయిని కన్నయ్య మృతికి కారకులైన వారిని ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం కింద శిక్షించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం రోడ్డుపై బైఠాయించి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె అబ్దుల్లా మాట్లాడుతూ వేమనపల్లి మండలం మంగేనపల్లిలో అగ్రవర్ణ కుటుంబం వద్ద పాలేరుగా పనిచేస్తున్న నాయిని కన్నయ్య వారి వేధింపులు, దుర్భాషల కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, కన్నయ్యకు చెందిన భూమిని కూడా వారు అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ నాయిని కన్నయ్య మృతికి కారకులైన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, కన్నయ్య కుటుంబానికి న్యాయం చేయాలని, అక్రమంగా పొందిన భూమిని తిరిగి వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐటిడిఎ అధికారులు, స్థానిక ఎంఎల్‌ఎ, జిల్లా కలెక్టర్ తక్షణమే కన్నయ్య కుటుంబాన్ని సందర్శించాలని, లేనిపక్షంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, ఆదివాసీలు, కన్నయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పంచాయతీ భవనం..

**ప్రజాపక్షం / చింతలమానేపల్లి :** ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామ పంచాయతీ భవనం ప్రమాదకర స్థితికి చేరుకుంది. 35 ఏళ్ల క్రితం నాటి నాసిరకం నిర్మాణంతో గోడ లు బీటలు వారి, పెచ్చులు రాలుతుండటంతో అధికారులు, గ్రామస్తుల్లో భయం నెలకొంది. శిథిల భవనం ఎప్పుడు కూలిపోతుందోనని వారు క్షణక్షణం వణికిపోతున్నారు. దీనితో గ్రామస్తులు పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. భవనం ఎప్పుడు మీద పడుతుందోనని భయంగా ఉందని. కొత్త పంచాయతీ భవనం కట్టిస్తే మాకు ధైర్యం వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి డబ్బా గ్రామంలో కొత్త పంచాయతీ భవనాన్ని నిర్మించాలని, పాణనష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# గర్భిణిల, పిల్లల ఆరోగ్య రక్షణకు టీకాలు అవసరం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్



**ప్రజాపక్షం/ మంచిర్యాల :** పిల్లలు, గర్భవతుల ఆరోగ్య రక్షణకు ప్రతిఒక్కరు టీకాలు వేయించాలని, టీకాలు వేయించటం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ తెలిపారు. మంచిర్యాల జిల్లాలో క్యాచ్ అప్ టీకాల కార్యక్రమంలో భాగంగా సోమవారం సంజీవయ్య కాలనీలో నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు జిల్లాలో మూడు విడతల్లో క్యాచ్ అప్ టీకాలు అందిస్తున్నట్టు తెలిపారు. ఎప్రిల్ 21 నుంచి 26 వరకు, మే 21 నుంచి 26 వరకు, జూన్ 23 నుంచి 30 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుందన్నారు. జిల్లాలో 136 వ్యాక్సినేషన్ శిబిరాల ద్వారా 240 మంది పిల్లలు, 41 మంది గర్భవతులకు టీకాలు వేయనున్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు, గర్భవతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం డాక్టర్ ఎస్ అనిత ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా టీకా ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రతాప్, బుక్క వెంకటేశ్వర్, జిల్లా మాస్ మీడియా అధికారి నాందేవ్, అల్లాడి శ్రీనివాస్, జగదీష్, లక్ష్మణ స్వామి, మూర్తి, పాత మంచిర్యాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జైనూర్‌లో నేడు భూభారతి అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ జైనూర్ :** భూభారతి పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని తహసీల్దార్ ఆడ బీర్షావ్ అన్నారు. జైనూర్ మండలంలోని గౌరీ గ్రామ పంచాయతీ రైతు వేదికలో మంగళవారం నిర్వహించనున్న మండల స్థాయి అవగాహన సదస్సు వివరాలను సోమవారం తాను తన కార్యాలయంలో వెల్లడించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లాస్థాయి అధికారులు హాజరుకానున్నారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల రైతులు, ప్రజలు ఈ సమావేశానికి హాజరై భూభారతి ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, తమ హక్కులు, బాధ్యతలపై స్పష్టత కల్గించుకోవాలని తహసీల్దార్ కోరారు.

## పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి

### పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ కుమార్



**ప్రజాపక్షం/ మందమర్రి :** పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అంటూ, ఉద్యోగ సమయంలో చేసిన కృషే విరమణ అనంతరానికి ఆనందాన్ని, తృప్తిని ఇస్తుందని పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మందమర్రిలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో పదవి విరమణ చేసిన వ్యాయామ ఉపాధ్యాయినిలు లలిత కుమారికి ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లలిత కుమారి 31 సంవత్సరాలపాటు సేవలందించారని, ఎంతోమంది విద్యార్థులను క్రమశిక్షణతో క్రీడాకారులుగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె. పురుషోత్తం మాట్లాడుతూ లలిత కుమారి సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, తిరుపతిరెడ్డి, జయశ్రీ, దేవమ్మ, మాధవి, పూర్వ విద్యార్థులు రవి బీరం, సరిత, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత



**పజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికవరి చేసి సోమవారం బాధితుడికి అందజేసినట్లు కాగజ్‌నగర్ రూరల్ ఎస్‌ఐ సందీప్‌కుమార్ తెలిపారు. కాగజ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుదరగూడ గ్రామానికి చెందిన నికోడె ప్రభాకర్ అనే వ్యక్తి తనకు ఒక మొబైల్ దొరికిందని పోలీస్ స్టేషన్‌కి వచ్చి తెలుపగా విచారించి అట్టి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వంకులం గ్రామానికి చెందిన బోయిరే గోపాల్ గా గుర్తించి మొబైల్ ఫోన్‌ను అందించడం జరిగిందని తెలిపారు. నిజాయితితో దొరికిన మొబైల్ ఫోన్‌ను తిరిగి ఇచ్చిన నికోడే ప్రభాకర్‌ను ఈ సందర్భంగా పోలీసులు అభినందించారు.

## జూబ్లీ కూరగాయల మార్కెట్ బంద్.. ప్రజల ఇక్కట్లు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న రాజంపేట జూబ్లీ కూరగాయల మార్కెట్ సోమవారం బంద్ కావడంతో ప్రజలు కూరగాయల కోసం తిరుగాడారు. కూరగాయల మార్కెట్ బంద్‌ను ఆసరాగా తీసుకుని కొంతమంది వ్యాపారులు పట్టణంలోని చౌక్‌లలో కూరగాయల విక్రయాలు కొనసాగించారు. దీంతో జూబ్లీ మార్కెట్‌లో వ్యాపారం పూర్తిగా తగ్గిపోయిందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ, కొందరి వ్యక్తిగత లాభాల కోసం వ్యాపారులను బహిరంగంగా చౌక్‌లకు తరలిస్తున్నారని వారు విమర్శించారు. పట్టణంలోని చౌక్‌లలో కూరగాయల విక్రయాలు జరగడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మహిళలు పేర్కొన్నారు. అందరూ ఒకేచోటగా మార్కెట్లోనే కూరగాయలు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారికు వినతి పత్రం అందజేశారు.

# ప్రజాప్రభుత్వంలో విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత

**ప్రజాపక్షం/చొప్పదండి:** మండలంలోని రుక్మాపూర్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో రూ.3.25 కోట్లతో అదనపు తరగతి గదులు, ప్రయోగశాలల నిర్మాణానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి విద్యాశాఖను పర్యవేక్షిస్తుండడంతో ప్రతి పాఠశాలలో కావాల్సిన మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి అత్యధిక నిధులు కేటాయిస్తూ పిల్లలకు కడుపునిండా భోజనం అందించాలని డైట్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ కౌన్సిలర్ పెరమాండ్ల మానస గంగయ్య, కొట్టె అశోక్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, డీఈవో జనార్దన్, ఎమ్మార్వో నవీన్ కుమార్, ఎంఈవో శ్రీనివాస్ దీక్షితులు తదితరులున్నారు.



## లక్ష్మి నగర్ అంగన్‌వాడీలో 'పోషణ్ పక్వాడ'

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని లక్ష్మి నగర్ అంగన్ వాడీ కేంద్రంలో ఐసిడిఎస్, మెప్మా ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయ మాట్లాడుతూ పిల్లలు వయసుకు తగిన బరువు, బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలియజేశారు. పిల్లలకు ప్రతి రోజు ఇవ్వాల్సిన ఆహారం గురించి తెలిపారు. లోప పోషణ ఉన్న పిల్లలను న్యూట్రిషన్ రీహాబిటేషన్ సెంటర్‌లో చేర్పించాలని తెలిపారు. అక్కడ అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు పోషకాహారం అందజేస్తారని, పిల్లలు మామూలు బరువుకి రావడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే గర్భిణీలు సాధారణ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు శిశువులకు ముర్రుపాలు తాగించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రీస్కూల్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ సతీష్, స్వప్న, ప్రియాంక, ఆర్‌పి ఇ.విజయ, సిహెచ్.స్వప్న, సిహెచ్ అంజలి, అంగన్‌వాడీ టీచర్ మెంగని పద్మ, విజయ, సమైక్య సంఘాల సభ్యులు, తల్లులు, పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ సెంటర్‌లో...

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ సంతోష్ నగర్ సెక్టార్ లోని ముకరంపు 1, 2లో శిశు సంక్షేమ అంగన్‌వాడీ, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోషణ పక్వాడలో భాగంగా అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.స్వప్న మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు వయసుకు తగిన బరువు, బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. పిల్లలు లోప పోషణం అధిగమించడానికి బాలామృతం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గర్భిణీలు సాధారణ ప్రసవం కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు పిల్లలకు తాగించాలన్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. తల్లిదండ్రులకు పోషకాహారం, ఇంట్లో ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించడం, రోజువారీ వ్యాయామం ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. పిల్లల్ని వీలైనంతవరకు ఫోన్లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని, వాటి వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువగా ఉందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాజేందర్, ఏఎన్‌ఎం రజిత, సువర్ణ, ఎం.శారద, అంగన్‌వాడీ టీచర్లు, సమైక్య సభ్యులు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



## ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదు

**ప్రజాపక్షం/ముత్తారం:** ఓటమి భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు.దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ అన్నమాటలను కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వయించకపోవడం వల్ల కేంద్రం నుండి వచ్చే నిధులు రాక గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని కిషన్ రెడ్డి అన్నారు.గ్రామాల్లో జై బాపుజీ జైం భీం అంటు ప్రచారం చేసే కాంగ్రెస్ నాయకులకు పల్లెల్లో పరిస్థితులు కనబడటం లేదా అని ప్రశ్నించారు. సర్పంచ్ లు ఉన్నప్పుడు కేంద్రం అభివృద్ధి జరిగిన గ్రామపంచాయతీలను ఉత్తమ గ్రామ పంచాయితీలుగా ఏంపిక చేసి అవార్డ్ లు రివార్డులు ఇచ్చే వారని ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయక ప్రజల వ్యతిరేకతను మూటగట్టుకుని సర్పంచుల కాలం 15 నెలలు పూర్తయి న ఓటమి భయంతోనేస్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం భయపడుతుందని కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఖమ్మంపల్లిలో ముందస్తు 'బడిబాట'



**ప్రజాపక్షం/ముత్తారం :** బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే లక్ష్యంతో నిర్వహించే కార్యక్రమం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ముందస్తుగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం విద్యార్థులతో కలిసి ర్యాలీ బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ హరిప్రసాద్ హాజరై గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని అలాగే బడి మానేసిన పిల్లలను కూడా బడిలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు తోపాటు డిజిటల్ విద్యా బోధన, క్రమశిక్షణ, అత్యుత్తమ ఫలితాలు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కై నాణ్యమైన విద్య బోధన ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పెళ్లి రోజున కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మంజుల పెళ్లి రోజు పురస్కరించుకని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, అర్చకులు శేషం నవీన్ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతి కాలంలోనే హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి రూపురేఖలు మార్చారని కొనియాడారు. వారి కుటుంబం ఎల్లకాలం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. నాయకులు బిరెడ్డి రెడ్డి సత్యనారాయణరెడ్డి, హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు వోరుగంటి భారతీదేవి, కుతుబుద్దీన్, సుందరగిరి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్, చల్లేటి శంకరయ్య, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షాబుద్దీన్, కక్కర్ల రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, కానవేణి శివ, అందె సురేష్, పచ్చిమట్ల జగన్, శ్రీరామోజు రాజ్ కుమార్, ఎలగందుల శివ, జీల శ్రీకాంత్, బిక్షపతి, లక్ష్మణ్ తదితరులున్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**ప్రజాపక్షం/కొత్తపలి:** మహిళలు ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా ఎదగాలని ఫాతిమా నగర్ అడోరేషన్ సొసైటీ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిస్టర్ ప్రీత అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని తీగలగుట్టపల్లి గ్రామంలో ఫాతిమా అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. మహిళల శక్తి గొప్పదని, వారు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు బాగుంటే ఆ కుటుంబం బాగుంటుందని, తద్వారా దేశం పురోగతి సాధిస్తుందన్నారు. నేర్చుకునే అంశం ఏదైనా కష్టపడి ఇష్టంతో క్రమశిక్షణతో నేర్చుకుని మిగతా వారికి ఆదర్శంగా ఉండాలన్నారు. కుట్టు శిక్షణ నేర్చుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మల్లేశం, నరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రూప, రమేష్, స్రవంతి, మౌనిక, సరిత, పద్మ తదితరులున్నారు.

## అనాథ ఆశ్రమంలో అన్నదానం

**ప్రజాపక్షం/కొత్తపలి:** కొత్తపల్లి పట్టణ మాజీ ఎంపిపి, మాజీ కౌన్సిలర్ వాసాల రమేష్ పుట్టిన రోజు సందర్భంగా స్పందన అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. వాసాల రమేష్ అన్న యువసేన కార్యకర్తలు మాట్లాడుతూ వాసాల రమేష్ రాజకీయంగా మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో చిట్యాల శ్రీనివాస్, పెంటి శేఖర్, పెంటి శ్రీకాంత్, సొట్టు సాయి, కుకట్ల రాజు, కట్ల సాయి, బొల్లబత్తిని రంజిత్, రఘు, రాజు, శంకర్ తదితరులున్నారు.

## ఇల్లందకుంటలో నేడే హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీసీతా రామచంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం హుండీ లెక్కింపు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఇంగిలె రామారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు వేసిన కానుకలను మంగళ వారం ఉదయం 9 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేస్తున్నట్లు , ఆసక్తిగల భక్తులు మంగళ వారం ఉదయం తొమ్మిదిగంటల లోపు డ్రెస్ కోడ్, లుంగీ బనియన్‌తో హాజరుకావాలని ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. వార్తకు ఫోటో ఉంది

## విద్యార్థులు సృజనాత్మకత పెంచుకోవాలి

**ప్రజాపక్షం/కొత్తపలి:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (నగునూరు) కరీంనగర్‌లో ప్రముఖ కవి, రచయిత, సినీ విమర్శకులు, కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత వారాల ఆనంద్ సృజనాత్మక ప్రక్రియలు గురించి అతిథి ఉపన్యాసం ఇచ్చారు.
విద్యార్థులు పఠనాసక్తి పెంపొందించుకుని కవితలు, కథలు రాయడం అలవాటు చేసుకోవాలని ఉద్బోధించారు. విద్యార్థులు రోజువారీ కార్యక్రమాలు చేసుకుంటూనే కొంత సమయాన్ని పుస్తక పఠనం కోసం కేటాయించాలని సూచించారు. అంతేకాక సృజనాత్మక రచన అలవాటు చేసుకుంటే మానసిక ఆనందం చైతన్యం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులకు వారి కోరిక మేరకు తాను రాసిన కొన్ని కవితలను వినిపించారు. ఈ సందర్భంగా తాను రాసిన విలువైన పుస్తకాలను ప్రిన్సిపాల్ డా.టి.మాలతికి అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సమత, సురేష్ కుమార్, పద్మజ, తెలుగు అధ్యాపకులు ఎర్రోజు వెంకటేశ్వర్లు, కవిత, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి కోరినట్లు మండల నాయకులు ఎలుక కొమురయ్య, జూల రాజేష్‌లు తెలిపారు. స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, మరికొందరు తీవ్రంగా గాయపడ్డున్నారని తెలిపారు. స్పీడ్ బ్రేకర్లతోపాటు బ్రహ్మణపల్లి ఎక్స్‌రోడ్ నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరినట్లు వారు తెలిపారు.

# బాసర అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్..



**ప్రజాపక్షం/బైంసా :** నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం బాసరలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా సరస్వతి అమ్మవారికి కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు కలెక్టర్‌కు స్వాగతం పలికారు.అనంతరం దేవస్థాన విశేషాలు కలెక్టర్ కు విరవించారు.ఆలయ పరిసరాల్లో స్వచ్ఛత,భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.భక్తుల సౌకర్యాల కోసం మెరుగైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఆర్.డి.ఓ కోమల రెడ్డి,తహసీల్దార్ పవన్ చంద్ర తో పాటు దేవస్థాన సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డుపై వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రోడ్డు పై ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మల్ పట్టణ ఎస్ఐ అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం నిర్మల్ పట్టణంలలో రోడ్డుపై వ్యాపారాలు నిర్వహిస్తున్న తోపుడు బండ్లు,పండ్ల వ్యాపారస్తులకు పోలీసులు అవగాహన కల్పించారు.రోడ్డుపై వ్యాపారాలు నిర్వహించవద్దని ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇందుల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు మహోత్సవ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు




**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రం నుంచి సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే రైతు మహోత్సవ సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతులతో కలిసి ప్రత్యేక బస్సులు నిజామాబాద్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# బిసి హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి. బ్రహ్మానందం



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** బిసి వసతి గృహాలలో పనిచేస్తున్న వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకుడు డి. బ్రహ్మానందం డిమాండ్ చేశారు. సోమవారం వర్కర్ల పెండింగ్ విత్తనాలు చెల్లించాలని కోరుతూ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఇంచార్జి సజీవన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ వర్కర్స్ కు గత 12 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల నిరవాదిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, బీసీ హాస్టల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) నాయకులు కొమురయ్య, అన్సర్ హుస్సేన్, లక్ష్మి, శారద, పార్వతి, శకుంతల, పోషక్క, సరోజ, జ్యోతి, సుజాత, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి భూభారతి చట్టంపై అవగాహన అవసరం

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/ సిర్పూర్ టి, కాగజ్ నగర్ :** భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ ఒ ఆర్ చట్టాన్ని తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్, సిర్పూర్ టి మండలంలోని రైతువేదికలో, కాగజ్ నగర్ మండలం వంజరి గ్రామ రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా భూకానూనాలపై ప్రజలకు స్పష్టత కలుగుతుందని అన్నారు. ధరణిలో తప్పుల సవరణకు అవకాశం లేకపోయినప్పటికీ, భూభారతిలో అప్పీల్ వ్యవస్థ వల్ల రైతులకు న్యాయం జరగనుందని పేర్కొన్నారు. పార్ట్ బిలో ఉన్న భూములకు కూడా పరిష్కార మార్గం ఏర్పడిందన్నారు. భూభారతి చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని కలెక్టర్ సూచించారు. అనంతరం శాసనమండలి సభ్యులు దండే విఠల్ మాట్లాడుతూ నూతన చట్టంతో రికార్డుల సవరణ, పట్టా మార్పిడి సులభమైందని చెప్పారు. శాసనసభ్యులు హరీష్‌బాబు మాట్లాడుతూ అసలైన భూ యజమానులకు ఇది ఉపయుక్తంగా మారుతుందని, నక్ష జతపరచే విధానం వల్ల భూ వివాదాలు తలెత్తకుండా పట్టా మార్పిడి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, తహసిల్దార్ కిరణ్, ఎంపిడిఒ, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. సిర్పూర్‌టి తహసిల్దార్ ఆర్. శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, మాజీ ఎంపిటిసి లు సర్పంచులు, నాయకులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అర్హుల జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయుత అందించి స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో అందిన దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహించి అర్హులైన వారి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, కమిటీ సభ్యులు తమ మండలంలో కార్యచరణ రూపొందించుకున ప్రతి దరఖాస్తును పరిశీలించి అర్హులైన వారి జాబితా రూపొందించాలని తెలిపారు. మే 15వ తేదీ వరకు సర్వే ప్రక్రియ పూర్తి చేసి జిల్లా స్థాయి కమిటీకి జాబితా అందించాలని, బ్యాంకర్ల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన సమయంలో ధ్రువపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. జనాభా ప్రాతిపదికన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, ఒకే గ్రామంలో ఒక్కటి యూనిట్ కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, ఆయా కార్పొరేషన్ల అధికారులు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో పాల్గొనాలని తెలిపారు. మండల కమిటీ నుండి జాబితా వచ్చిన అనంతరం మే 21 నుండి 30వ తేదీ వరకు జిల్లాస్థాయి కమిటీ పరిశీలన తరువాత అర్హులైన వారికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వరి జోషి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందార్ల ఆగడాలతో కన్నయ్య ఆత్మహత్య

## సిపిఎం చెన్నూరు ఏరియా కార్యదర్శి బోడెంకి చందు



**ప్రజాపక్షం/చెన్నూరు :** పెత్తందార్ల ఆగడాలకు నాయిని కన్నయ్య బలయ్యాడని, అతని కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఎం చెన్నూరు ఏరియా కార్యదర్శి బోడెంకి చందు డిమాండ్ చేశారు. సోమవారం చెన్నూరు పట్టణంలోని తెలుగుతల్లి విగ్రహం వద్ద పార్టీ కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి మండలాల్లో పెత్తందార్ల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, పేదల జీవితాలతో చలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో నాయిని కన్నయ్య తనపై జరిగిన దౌర్జన్యాన్ని భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని చెప్పారు. కన్నయ్య కుటుంబానికి ఇప్పటికైనా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు, ఇంటిలో ఉద్యోగం, 50 లక్షల రూపాయల పరిహారం అందించాలని, అలాగే అతని పేరున అక్రమంగా ఎవరు భూమిని పట్టా చేసుకున్నారో విచారించి ఆ భూమిని తిరిగి కుటుంబానికి అప్పగించాలన్నారు. పెత్తందారులకు భయపడి అధికారులు మూగబోయారని సిపిఎం తరపున ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్యామల ఉమారాణి, బోండ్ల సరిత నాగజ్యోతి, సిడం సమ్మక్క, తుమ్మ రేణుక, భూధక్క, రాజేశ్వరి, సత్తక్క, ఎల్లమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళను ఆదుకున్న కానిస్టేబుల్

ప్రజాపక్షం/సిర్పూర్(టి) : మతిస్థిమితం లేని మహిళను ఆదుకొని మానవత్వం చాటిన ఘటన సిర్పూర్(టి) మండలంలో చోటు చేసుకుంది. డాడా నగర్‌కు చెందిన సిరినేని మౌనిక అనే మహిళ సోమవారం సిర్పూర్ పరిసర ప్రాంతాల్లో ఒంటరిగా తిరుగుతూ కనిపించింది. విషయాన్ని గమనించిన మహిళ పోలీస్ కానిస్టేబుల్ సుమలత వెంటనే స్పందించారు. మౌనికకు ఆహారం అందించిన సుమలత, ఆమె వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అనంతరం ఆమెను సురక్షితంగా సిరినేని శేషు, సౌందర్యకు అప్పగించారు. ఈ సందర్భంగా సుమలత మానవత్వంతో కూడిన చర్యను సిఐ ముత్యం రమేష్, ఎస్ఐ కమలాకర్ ప్రశంసించారు. సంఘటనపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కందకాల పనులలో నాణ్యత పాటించాలి

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** కందకాల పనులలో న్యాణత పాటించాలి ఉపాధి హామీ కూలీలు కందకాల పనులలో నాణ్యతను పాటించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు.సోమవారం సారంగాపూర్ మండలంలో వారు పర్యటించి ఉపాధిహామీ పనులను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీఓ,ఏపీఓ,టీఏ సునీల్,పంచాయతి సెక్రకటరీ కృష్ణ,ఎఫ్.ఏ శ్రీనివాస్,వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శి లు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా ఇసుక అక్రమ రవాణా..

**ప్రజాపక్షం/సర్నాపూర్ :** ఇసుక మాఫియా రోజు రోజుకు రెచ్చిపోతుంది.అక్రమంగా రవాణా నర్సాపూర్ జి మండల పరిధిలోని వాగులు వంకలు ప్రాంతాల్లో కొందరు స్వార్ధపరులు అక్రమార్కుల చర్యల కారణంగా స్వరూపాన్ని కొల్పోతున్నావి అని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి.దాన్ని అరికట్టాల్సిన అధికారులు అదేమి పట్టనట్టు వ్యవహరించడం పట్ల ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా అక్రమ ఇసుక రవాణా ను అరికట్టాల్సిన రెవెన్యూ అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.నర్సాపూర్ జి మండల ప్రాంతంతో సుద్దవాగు వంకలు నుంచి పెద్ద ఎత్తున ఇసుక అక్రమ సాగుతున్నట్లు బహిరంగ ఆరోపణలు వస్తున్నాయి.గతంలో రాత్రివేళల్లో మాత్రమే అక్రమ రవాణ సాగిస్తున్న అక్రమార్కులు ప్రస్తుతం మరింత బరితెగించి ఉదయం వేళల్లోనే ట్రాక్టర్లను ఏర్పాటు చేసి ఇసుక తవ్వకాలు చేస్తున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఉదయం వేళల్లోనే 4 గంటల నుండి ఇసుక పాత నర్సాపూర్ ప్రదేశాల్లో ఇతర ప్రాంతాలకు ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.అధికంగా ఇళ్ల నిర్మాణాలు జరుగుతుండడంతో ఇసుక కేకు అక్కడ డిమాండ్ ఏర్పడింది.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి..



**ప్రజాపక్షం/సోన్ :** సోన్ మండలం సిద్ధిలకుంట గ్రామానికి చెందిన నాయకులు రాజారెడ్డి,మాతృమూర్తి భూమవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతచెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని ఇచ్చారు.వీరి వెంట నాయకులు గంగారెడ్డి,సతీష్ రెడ్డి,రాజు,చిన్నారెడ్డి,తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని బుగ్గారం మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గోపులాపూర్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ముందస్తు బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. పిల్లలకు ఆట,పాటలతో కూడిన ఒత్తిడికి లోను కానీ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణ కుమార్, ఉపాధ్యాయుడు తిరుపతి, సి అర్ పి పురుషోత్తం,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో మెరిసిన చిన్నారులు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా జిల్లా స్థాయిలో సోమవారం నిర్వహించిన గణితం, సైన్స్ క్విజ్ పోటీలలో బుగ్గారం మండలం శేకల్ల, బుగ్గారం ప్రాథమిక పాఠశాల చిన్నారులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించి శభాష్ అనిపించుకున్నారు.అలాగే జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్విజ్ పోటిల్లో పాల్గొని. పళ్ళికొండ వర్షిత్ ధ్వితీయ స్థానం సాధించారని పాఠశాల నప్రధానోపాధ్యాయులు ఎన్నం రాంరెడ్డి తెలిపారు. కాగా జిల్లా స్థాయిలో రాణించిన చిన్నారులను మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, సిఆర్పి పురుషోత్తం, శ్రీలత, సంపత్, ఉపాధ్యాయులు శ్రీధర్, ప్రకాష్ ,ప్రభాకర్, లక్ష్మి, శ్రీలత, రవికుమార్, త్రివేణి, కమిటీ సభ్యులు,గ్రామస్తులు అభినందించారు.

## మూఢనమ్మకాల ప్రభావం

**ప్రజాపక్షం/ముత్తారం :** మనుషులు ప్రపంచంతో పోటీ పడుతున్న విషయం అందరికి తెలిసిందే.టెక్నాలజీ ప్రతి ఒక్కరి.. అందుబాటులోకి వచ్చింది. ప్రతి ఒక్కరి చేతిలో... స్మార్ట్ ఫోన్ లు కూడా ఉన్నాయి.అయినప్పటికీ నేటి సాంకేతిక యుగంలో మూఢనమ్మకాల ప్రభావం మాత్రం ఎక్కడో ఒక చోట కొనసాగుతుంది.మూఢ నమ్మకాలపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం అలానే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.ఇదే పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామం పరిధిలోని ప్రగతి విద్యాలయానికి వెళ్లే రోడ్డు మూడు బజార్ల దగ్గర ఆదివారం తెల్లవారుజామున కొబ్బరి కాయ,ఉల్లి గడ్డ, నిమ్మ కాయ,ఎల్లిగడ్డ, కోడి గుడ్లు, పసుపు, కుంకుమ ముద్దలు దర్శనమిచ్చాయి.అటు వైపు నుండి టు వీలర్ వాహనం దారులు కాలి నడకన వెళ్లే వారు ఇది ఒక్కసారిగా భయాందోళనకు లోనయ్యారు.ఇది ఏంటిదని ఇక్కడ ఎవరో.. క్షుద్ర పూజలు చేశారని.. వాటి మీదకి నుండి దాటవద్దని... ఒక వేళ దాటితే.... మంచిది కాదని కాసేపు చెప్పుకుండడం విశేషం.ఏది ఏమైనా .. మూఢ నమ్మకాలను విడాలని సైన్స్, టెక్నాలజీ తో పోటీ పడే విధంగా ముందు వెళ్లే అవసరం ఉందని అనుకుంటున్నారు.

## ప్రతి విద్యార్థికీ జీవన నైపుణ్యం తప్పనిసరి



**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రతి విద్యార్థికి జీవన నైపుణ్యం తప్పనిసరి అని, అప్పుడే వారు భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించగలరని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాన్య ఫౌండేషన్ ఆద్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చేపట్టిన జీవన నైపుణ్యం సవాళ్లు స్థిరత్వం కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విధ్యార్థులు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సర్టిఫికెట్ ప్రధానం చేశారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జన్య ఫౌండేషన్ ఆద్వర్యంలో జిల్లాలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో జీవన నైపుణ్యంపై వివిధ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులతో విటమిన్ గార్డెన్ ఏర్పాటు చేసి ఉత్పత్తిని వారి చేతే మార్కెటింగ్ చేయించామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేల రకం, విత్తన శుద్ధి, ఎరువులు, పంట రకాలు, కొలతలు అమ్మకంలో మెళకువలు, అకౌంటింగ్, బుక్ కీపింగ్ వంటి అనేక భిన్నమైన అంశాలను విధ్యార్థులు నేర్చుకున్నారని తెలిపారు. గణితం, సైన్స్ టీచర్లను ఇందులో భాగస్వామ్యం చేసామని, చదువుకున్న అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవడం ద్వారా విధ్యార్థులు నైపుణ్యం సాధించగలరని వివరించారు. రానున్న విద్యాసంవత్సరంలోనూ ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని తెలిపారు. జన్య ఫౌండేషన్ చైర్మన్ సురేందర్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్లానింగ్ కో ఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం



**ప్రజాపక్షం/చొప్పదండి:** పదవి విరమణ పొందిన చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ జడ్పిహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కుంబాల రుషేంద్రమనిని విధ్యార్థులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు , ప్రజాసంఘాల నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. మండల కేంద్రంలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, బందుమిత్రులు, కుటుంబ సభ్యులు పదవి విరమణ పొందిన రుషేంద్రమని టీచర్‌ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఈవో శ్రీనివాస్ దీక్షితులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విధ్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని తెలిపారు. 36 సంవత్సరాలుగా రుషేంద్రమని అంకితభావంతో చురుకుగా విద్యాబోధనను విజయవంతంగా నెరవేర్చాని కొనియాడారు. కార్యక్రమంలో చొప్పదండి జడ్పిహెచ్ఎస్ (బాయ్స్) ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.సుధాకర్, రుక్మాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్, రుక్మాపూర్ మాజీ సర్పంచ్ కర్ర శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, ఉపాధ్యాయులు యశోధ, పుష్పలత, ఇందిర, జ్యోతి, సముద్రాల అంజయ్య, శ్రీవాణి, శారద, సురేందర్, మల్లిఖార్జున్, ఉమాదేవి, శాంతికిరణ్, హరిచరణ్, శ్రీనివాస్ రెడ్డి, వేణు, సాయన్న, సిఆర్‌పిలు విధ్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ-1, 2, 3 ఏరియాల కాలనీలకు సురక్షిత నీరు



**ప్రజాపక్షం/గోదావరిఖని:** రామగుండం మండలం జనగామ గ్రామంలో సింగరేణి సీఎస్సార్ నిధులతో చేపడ్తున్న పలు అభివృద్ధి పనులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, ఆర్జీ1 జీఎం డి.లలిత్‌కుమార్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. రూ.15 లక్షలతో దోభి ఘాట్, శౌచాలయం, వాటర్ ట్యాంక్, రెస్ట్ షెల్టర్, బోర్‌వెల్ నిర్మాణాలకు శిలాఫలకం వేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా సింగరేణి ఆధ్వర్యంలో రూ.15 లక్షలతో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సింగరేణి కార్మికుల నివాస కాలనీల్లో తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు శాశ్వత ప్రాతిపదికన రూ.25 కోట్లతో ర్యాపిడ్ గ్రావిటి ఫిల్టర్ నిర్మాణాన్ని చేపడ్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సింగరేణిలోనే అతి పెద్ద ఫిల్టర్‌ను నిర్మిస్తున్నట్లు దీనివల్ల ఆర్జీ1, 2, 3 ఏరియాలతోపాటు సెంటినరీకాలనీ వరకు ఉన్న కాలనీల్లో కార్మిక క్వార్టర్లకు సురక్షిత నీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ సెంట్రల్ సెక్రటరీ కె.స్వామి, డీజీఎం పర్సనల్ డి.కిరణ్‌బాబు, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, డీజీఎం ఫారెస్టు కర్ణ, ఎస్.సి. సివిల్ వరప్రసాద్, డివైఎస్‌సి సివిల్ వసంత్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు మహంకాళిస్వామి, ముస్తాఫా, పాలసాని శ్రీనివాస్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, జనగామ శివ, జనగామ సాయిల్, నారాయణ, శ్రీనివాస్, స్వామిలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని హరిపురం, కేశనపల్లి, మైదంబండ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఐకెపి ఎపిఎం పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోనే తమ బ్యాంకు ఖాతాలో నగదును జమ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అలాగే మండలంలోని హరిపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు ఐకెపి ఎపిఎం పద్మతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు,ఐకెపి సీసీలు రాజ్యలక్ష్మి,తిరుపతి, వీవోఏలు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని పెద్ద పెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున తమ క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం నుండి సుమారు పదివేల మంది కార్యకర్తలు & నాయకులు, ప్రజలు తరలి వెళ్లడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం అయ్యాయని,నేటి బిఆర్ఎస్ పార్టీ, అనాటి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఈ "సభను తెలంగాణ" వ్యాప్తంగా నాయకులు & కార్యకర్తలు విచ్చేసి రజతోత్సవ సభను పండగలాగా చేసుకోవడానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ బిడ్డల పార్టీ అని, తెలంగాణ ఆత్మగౌరానికి ప్రతీక అని, తెలంగాణ ఆత్మగౌరాన్ని మరొకసారి స్రృషించు కోవడానికి, ఈ సభ ద్వారా మరొకసారి తెలంగాణ ప్రజలందరూ కూడా తిరిగి తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా పనిచేశామో అదేవిధంగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలో మరోసారి మన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నాయకులు, మాజీ ఎంపీపీలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విహెచ్ పి విభాగ్ స్థాయి గోరక్షక్‌లో భాగస్వామ్యులు కావాలి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని గల రెడ్డి ఫంక్షన్ హాల్ విశ్వహిందూ పరిషత్ విభాగ్ స్థాయి గో రక్ష ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిలభారత గోరక్ష సహ ప్రముఖ్ ఆకారపు కేశవరాజు, నాలుగు జిల్లాల నుంచి గోరక్ష ప్రముఖ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోరక్ష అనేది కేవలం ఒక నమ్మకానికి మతానికి సంబంధించినది కాదని గో ఆధారిత వ్యవసాయం తో ఆరోగ్యకరమైన,అతి తక్కువ ఖర్చుతో లాభసాటి వ్యవసాయం చేసుకోవచ్చని అలాగే గోత్పత్తుల వల్ల గ్రామస్థాయిలో కుటీర పరిశ్రమలు ఏర్పరచుకొని వాటి ద్వారా అదనపు ఆదాయం పొందే విధానాల గురించి తెలియజేశారు. గోరక్షణ అనేది ఏ ఒక్క సంస్థకు చెందిన నినాదం కాదని ఇది గ్రామస్థాయి సామాన్య వ్యక్తి కూడా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు గోరక్ష వాటి ఆవశ్యకతను తెలియజేసేలా మే నెలలో రాష్ట్రవ్యాప్తంగా తాసిల్దారులకు కలెక్టర్లకు ప్రతి గ్రామం నుండి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఉద్యమ రూపంలో కార్యాచరణ చేపట్టబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర గోరక్ష ప్రముఖ ఇసంపల్లి వెంకన్న, రాధాకృష్ణ రెడ్డి, పద్మాకర్, రాజు,నరేష్,సత్యం,మండల సహ ప్రముఖ్ కోట తిరుపతి,గోశాల ప్రముఖ్ సమిండ్ల సత్యం,సాతాల లక్ష్మణ్, తుకారం,వెంకటేష్,పోచమల్లు,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెదర్ యాప్ ద్వారా రైతులకు ఎంతో మేలు


**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలములోని అంతర్గం, అంబారిపేట్ ఐకేపీ, చెలిగల్ ఎఎంసి, తాటిపెల్లి, మొరపెల్లి గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రలను సోమవారం రోజున జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లతపరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడుతూ దాన్యం కొనుగోళ్ళను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమనీ, కాబట్టి ఇట్టి విషయములో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదేశించినారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ప్యాడీ క్లీనర్లులు ఏర్పాటు చేస్తూ రైతులతో వరిధాన్యం శుభ్రం చేయించాలని, తేమ శాతం ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెదర్ యాప్ అందుబాటులోకి తెచ్చినట్లు జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రదేశాల్లో వర్షం ఎప్పుడు కురుస్తుందని, ఏ సమయంలో వస్తుంది అనే వివరాలతో పాటు వాతావరణ సూచనలు ఈ యాప్ తెలియజేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు అకాల వర్షాలకు పంట నష్టం జరగకుండా వెదర్ యాప్ సూచనలు పాటించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల ఆర్.డి.ఓ, జితేందర్ రెడ్డి, జగిత్యాల రూరల్ తహసిల్దార్, మేటుపల్లి, మరియు జగిత్యాల రూరల్ సంబందిత అధికారులు, నాయబ్ తహసిల్దార్లులు, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లులు,రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు..



**ప్రజాపక్షం/కుంటాల :** కుంటాల మండలం లోని గ్రామాల్లో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఎంపీడీఓ లింబాద్రి అన్నారు.సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు,కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా నిర్వహించిన సర్వేలో గుర్తించిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వ విధివిధానాలను వివరించారు.వివిధ శాఖల అధికారులు,కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు.రైతురుణమాఫీ,విద్య,వైద్యం,వ్యవసాయం,పింఛన్లు,ధరణి,భూ సమస్యలు,డబుల్ బెడ్ రూమ్ రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన దరఖాస్తులు,సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు.దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి,కార్యక్రమాన్ని నిర్వహించారు.పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను అదనపు కలెక్టర్ ఫోన్ ద్వారా స్వీకరించారు.ప్రజల సమస్యలను విని, వాటిని నమోదు చేసుకొని,సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కరం కొరకు ఆదేశాలు జారీ చేశారు.దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి.ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు.ప్రతి సోమవారము ఉదయం 10.30 నుంచి 11 గంటల మధ్యలో,దూర ప్రాంత ప్రజలు 9100577132 ను సంప్రదించడం ద్వారా తమ సమస్యలను తెలుపువచ్చునన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఒ రత్నకళ్యాణి ,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సిఎంఆర్ బకాయిలను వెంటనే చెల్లించండి.

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ..

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు జారీ చేశారు.సోమవారం బైంసా అర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె రైస్ మిల్లర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,గతంలో మిల్లర్లు ప్రాసెసింగ్ కు తీసుకున్న ధాన్యానికి సంబంధించి బకాయిఉ ఇంకా చెల్లించకపోవడాన్ని గుర్తు చేశారు.రైస్ మిల్లర్లు వారీగా పెండింగ్ బకాయిలను త్వరగా చెల్లించాలన్నారు.గడుపు లోపు చెల్లించని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చర్యలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.మిల్లింగ్ ప్రక్రియలో పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతకుముందు ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి రికార్డు రూమ్,సిబ్బంది.విధులను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఆర్డీవో కోమల్ రెడ్డి,సివిల్ సప్లై డీఎం సుధాకర్,తహసీల్దార్ ప్రవీణ్ కుమార్,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులుద,తదితరులు పాల్గొన్నారు.

## ఎకరాకు 20 క్వింటాలు కొనుగోలు చేయాలి..

### జోన్న రైతుల డిమాండ్



**ప్రజాపక్షం/కుంటాల :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు లో పరిమితిని ఎత్తి వేయాలని సోమవారం రైతులు కొనుగోలు కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు.కుంటాల మండలంలోని పెంచికల్ పాడ్ గ్రామంలో రైతులు అధిక విస్తీర్ణంలో జొన్న సాగు చేశారు.ప్రభుత్వం ఎకరాకు 14 క్వింటాలు కొనుగోలు చేయాలని లిమిట్ విధించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఎకరాకు 20 నుండి 25 క్వింటాలు దిగుబడి వస్తుందని,ప్రభుత్వం లిమిట్ విధించడంతో తాము మిగతా జోన్నలు ఎక్కడ అమ్ముకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఎకరా కు 20 క్వింటాలు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 25న ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు ఉద్యోగ మేళా..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి ఆధ్వర్యంలో హెచ్చిఎల్ టెక్నాలజీ నిర్వహిస్తున్న టెక్ బి ప్రోగ్రాం కొరకు ఈనెల 25న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు డిఐఈఓ జాదవ్ పరుశురాం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.వారు మాట్లాడుతూ 2024,25 సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న ఎంపీసీ, సిఇసి,బైపిసి ఒకేషనల్ విద్యార్థులకు 25 శుక్రవారం ఉదయం 9 గంటలకు ఎస్ఎస్ కంప్యూటర్ ఆఫ్ టెక్నాలజీ న్యూ బస్టాండ్‌వద్ద మెగా జాబ్ మెళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.75 శాతం ఓవరాల్ సగటు,మ్యాథమెటిక్స్ లో 60 శాతం మార్కులు పొందిన వారు అర్హులని తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు పదవ తరగతి,ఇంటర్మీడియట్ సర్టిఫికెట్,ఆధార్ కార్డు,ఫోటో,ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ తో హాజరుకావాలని అన్నారు.పూర్తి వివరాలకు హెచ్సీఎల్ ప్రతినిధి 8074065803 నంబర్ కు సంప్రదించాలన్నారు.

## ఏరాజ్ పల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం ఏరాజ్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 199293 సంవత్సరంలో 7వ తరగతి చదివిన పూర్వ విద్యార్థినీ విద్యార్థులు సోమవారం వారి క్లాస్‌మెంట్ చంద్రకాంత్ రెడ్డి నివాస గృహంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మరిచిపోలేని సన్నివేశాలను నెమరు వేసుకున్నారు. ఉద్యోగరీత్యా వివాహాలు చేసుకొని దూర ప్రాంతాలలో సైతం స్థిరపడినప్పటికీ వారి పిన్నతనంలో చిలిపి చేష్టలు, చదువును అభ్యసించిన సన్నివేశాలను గుర్తు చేసుకుంటూ సంతోషకరమైన వాతావరణాన్ని నెలకొల్పారు. 33సంవత్సరాల సుధీర్ఘకాలం తరువాత విద్యార్థినీ విద్యార్థులు ఒక దగ్గరికి చేరుకొని ఆత్మీయతను పంచుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఎవరు ఏ స్థాయిలో స్థిరపడినప్పటికీ ఒకరికీ ఒకరం సోదరా భావంతో ఉంటూ సహాయ సహకారాలు చేసుకుంటూ తోడునీడగా ఉందామన్న సంకల్పం వారి ఆత్మీయతలో కలిగింది. ఈ కార్యక్రమంలో ఏరాజ్‌పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల ఏడవ తరగతి పూర్వ విద్యార్థినీ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య

**ప్రజాపక్షం/మోర్తాడ్:** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాను అందిస్తున్నామని మోర్తాడ్ మండల ఎంఈఓ సమ్మిరెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో సోమవారం రాష్ట్ర విద్యాశాఖ పిలుపు మేరకు ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి మండలంలోని యుపిఎస్ పాఠశాల విద్యార్థులను యుపిఎస్ మధునగర్ తిమ్మాపూర్, యుపిఎస్ పాలెం, యుపిఎస్ గాండ్లపేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులను జడ్పిహెచ్ఎస్ దొనకల్ పాఠశాలను సందర్శించారు. అలాగే యుపిఎస్ డోన్‌పాల్ పాఠశాల విద్యార్థులు జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలను, యుపిఎస్ వడ్యాట్ పాఠశాల విద్యార్థులు కేజీబీవీ మోర్తాడ్ పాఠశాలను సందర్శించారు. ఈ ఉన్నత పాఠశాలలో మౌళిక సదుపాయాలను అలాగే సైన్స్ ల్యాబ్, లైబ్రరీ ఆట స్థలం, ఐఎఫ్‌బి ప్యానెల్ ద్వారా బోధనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి డి.సమ్మిరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డికె.జగదీశ్వర్, ఏ.ప్రభాకర్, ఆయా పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిసాన్ మేళాలో పాల్గొన్న మండల రైతులు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిజి కాలేజీ గ్రౌండ్‌లో రైతు మహోత్సవం(కిసాన్ మేళ) కి మోర్తాడ్ మండలం నుంచి రైతులు పాల్గొన్నారు. రైతు సోదరులు ఈ మంచి అవకాశంగా కిసాన్ మేళకి వచ్చి, వ్యవసాయ స్టాళ్లు, ఆధునాతన సాంకేతిక పద్ధతులు, నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, యంత్ర పరికరాలు ఉపయోగాలు వంటి ఎన్నో అంశాలు తెలుసుకున్నామని పలువురు రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్, ఎఈఓ లు రంజిత్, లకపతి, శ్రీలత, మహేష్ రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

### బడిబాటలో వాడీ పాఠశాలలో సమావేశం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందించబడుతుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరామయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం బడిబాట లో భాగంగా ధర్పల్లి మండలంలోని వాడీ ప్రాథమిక పాఠశాలలో హెడ్‌మాస్టర్ ప్రసన్న కుమార్ గ్రామాభివృద్ధి కమిటీ విద్యార్థుల తల్లిదండ్రుల, గ్రామ యువకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ బడిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల, యువకుల నుంచి సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరామయ్య మాట్లాడుతూ ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థులను వాడీ ప్రాథమిక పాఠశాలకు 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు హోన్నాజీపేట్‌లోని హైస్కూల్‌కు పంపించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ బడ్జెట్‌లో 22 వేల కోట్లు కేటాయించిందని, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మరమ్మతులకు నిధుల కేటాయించి పనులు చేయించటం జరిగిందన్నారు. వాడీ ప్రభుత్వ పాఠశాల ఒకప్పుడు ఎంతో పేరుగాంచిందని, మళ్లీ పూర్వ వైభవం రావలంటే గ్రామంలోని ప్రతిఒక్కరూ వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ ప్రసన్నకుమార్, పంచాయతీ కార్యదర్శి ఇలియాస్, వాడీ వీడీసీ చైర్మన్ రవిరెడ్డి, సభ్యులు రాజు, సురేష్, సాయిలు, గ్రామస్తులు యెల్లారం భాస్కర్, రాంచందర్, రాజేందర్, గంగామోహన్, ప్రవీన్, గంగాసతీష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నౌసిరాం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రంలో ప్రజానిలయంలో సోమవారం మోర్తాడ్ గ్రామానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ చెక్కులని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, ఏఎంసి డైరెక్టర్లు భూత్పరం మైపాల్, నవీద్, యువజన నాయకులు అర్గుల రమేష్, జెడి చిన్న గంగారాం, నసీర్, గురువయ్య, ముస్కు రమేష్, మైపాల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా యువ వికాసం లక్ష్యాల కేటాయింపు

ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి : రాజీవ్ యువ వికాసం క్రింద గ్రామాలకు లక్ష్యాల కేటాయింపు ప్రక్రియ ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నిరుద్యోగ యువత యువకులు ఆత్మగౌరవంతో జీవించేలా ఈ పథకాన్ని రూపొందించామని అన్నారు. బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు యువకులకు అవసరమైన గైడెన్స్ అందించాలని కలెక్టర్ తెలిపారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండలాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, బ్యాంకర్లు రాజీవ్ వివో వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అనర్హుల దరఖాస్తులను తిరస్కరించిన తర్వాత ఆమోదయోగ్యమైన దరఖాస్తుల సంఖ్య ఆధారంగా ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ మైనారిటీ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యువ వికాసం యూనిట్ తుది లక్ష్యాల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా



గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఈడి ఎస్సీ కార్పొరేషన్, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన నిందితుడు దాసరి మురళి అరెస్టు




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : ఆన్‌లైన్ సెంటర్‌లే లక్ష్యంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ప్రధాన నిందితుడు దాసరి మురళిని అరెస్టు చేసిన రిమాండ్‌కు తరలిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే వివరాలు వెల్లడించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో దాసరి మురళిపై దేశ వ్యాప్తంగా ఎన్‌సిఆర్‌పిలో నమోదు అయిన 38పిటిషన్లలో సుమారుగా 45లక్షల మోసాలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మహారాష్ట్ర భీవండికి చెందిన దాసరి మురళి అనే వ్యక్తి భీవండిలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నడుపుతూ వచ్చిన డబ్బుతో జీవనం సాగిస్తూ విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి సులభమార్గంలో డబ్బులు సంపాదించాలని భీవండికి చెందిన తన స్నేహితులు అయిన విలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జితేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ అనే వ్యక్తులతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి మురళి అనే ఆన్‌లైన్ సెంటర్లను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ సెంటర్ వ్యక్తులకు కాల్ చేసి తనని తను ఒక ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తిగా పరిచయం చేసుకుని నాకు రోజు వారీగా ఆన్‌లైన్ లావాదేవిలు ఎక్కువ ఉంటాయని నేను మా వాళ్లతో నగదు డబ్బులు పంపిస్తానని ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేయాలని నమ్మించి అకౌంట్‌లోకి వచ్చిన నగదును ఐదుగురు పంచుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. వీరిపై వేములవాడలో పిర్యాదు చేయగా వేములవాడ పట్టణ పోలీస్ కేసునమోదు చేసి స్పెషల్ టీం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా సాంకేతికత ఆధారంగా నలుగురు నిందితులను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పరారీలో ఉన్న మురళి కోసం వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్, ఎస్సై రమేష్, సైబర్ టీం ఆర్ఎస్ఐ జునైద్, కానిస్టేబుళ్లు ఇమ్రాన్, షమీ ఆధ్వర్యంలో స్పెషల్ టీం ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా కోరుట్ల వద్ద నిందితుడు ఏ వన్ మురళిని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వేములవాడ టౌన్ ఎస్ఐ రమేష్, సైబర్ టీం ఆర్ఎస్ఐ జునైద్, కానిస్టేబుళ్లు ఇమ్రాన్, షమీ పాల్గొన్నారు.

## జనవాసాల మధ్య కారంపొడి తయారీ వద్దు...!!

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : జనం నివసిస్తున్న ప్రాంతాలలో కారంపొడి దర్మాబాద్ తయారి కేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని పదకొండో వార్డు కాలనీ వాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు.దీని వలన చిన్నపిల్లలకు ఊపిరితిత్తుల లోకి వెళ్ళి సంబంధిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని విన్నవించుకున్నారు.పలుమార్లు పంచాయితి అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ముందే జాగ్రత్త తీసుకోవాలని పదకొండో వార్డు కాలనీ వాసులు మీడియా సమావేశంలో మాట్లాడారు.అధికారులు స్పందించాలని కోరుతున్నారు.లేదంటే పంచాయితి,ఎమ్పీడీవో కార్యాలయం ముట్టడిస్తామన్నారు.ఇకనైనా రక్షణతో కూడిన,జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని భాధితులు విన్నవించుకున్నారు.దీనిపై మీడియా ఎంపీడీవో సత్తయ్యకు వివరణ



కోరగా రోడ్డుకు ముందు పెట్టవద్దని జనాలకు ఆటంకం కలగకుండా చేయవద్దని యాజమాన్యానికి సూచించామని అన్నారు. ఎంపీవోకు,సెక్రటరికి ఎండార్స్ చేశామన్నారు.దీనిపై సమస్యలు తలెత్తవద్దని చెప్పమని ప్రజాపక్షం ప్రతినిధితో మాట్లాడారు.

## కబ్జాదారు కోరులో ప్రభుత్వ భూమి

ప్రజాపక్షం/ముస్తాబాద్: ముస్తాబాద్ మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ యథేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వ భూములు ఆక్రమించినా అడిగేవారు ఉండరన్నా ధీమాతో కబ్జాదారులు పెట్రేగిపోతున్నారు. భూములు ఆక్రమించి దర్జాగా వ్యవసాయ భూములుగా మార్చి బోర్లు వేసి పంటలు సాగు చేస్తున్నారు. ప్రభుత్వ భూమిపై ఎవరికి హక్కులుండవు. అయినా కొందరు ఆక్రమార్కులు వాటిని రాత్రి జెసిబితో చదును చేసుకుంటున్నారు. తమ ఆధీనంలో ఉంచుకుంటున్నారు. చీకోడ్ పంచాయతీ పరిధిలోని కబ్జాలు చేయడం సర్వ సాధారణంగా మారిపోయింది. పలుమార్లు పత్రికలలో భూ కబ్జాల కథనాలు ప్రచురణమైన అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసుకుంటూ పోతున్నారు అక్రమార్కులు. ప్రభుత్వ అధికారులు ఉన్నామని నిరూపించుకుంటారో లేదోనని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయం



వారి దృష్టికి వెళ్లలేదా అంటే వెళ్తున్నా కూడా నిర్లక్ష్యంగా ఉండడంతో కబ్జాదారుల పని సులువుఅయిపోతుంది. ప్రభుత్వ భూములు ఎవరైనా కబ్జా చేసుకోవచ్చని జీవో ఇస్తే సరిపోతుందని, ప్రజలు ఎద్దేవా చేస్తూ, గ్రామంలోని ప్రభుత్వ భూములు కాపాడితే గ్రామ అవసరాలకు ప్రభుత్వ కార్యక్రమాలకు అవసరం పడతాయని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి: సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సన్న రకం ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాసంగి పంటలో మన జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. మార్కెట్ లో డిమాండ్



లేని సన్న రకం విత్తనాల గురించి వ్యవసాయ శాఖకు నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సన్న రకం ధాన్యం మిల్లింగ్ చేసేందుకు 10 బాయిల్డ్ రైస్ మిల్లులను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, పౌర సరఫరాల అధికారి సమన్వయం చేసుకుంటూ ఏ కొనుగోలు కేంద్రం నుంచి ఏ రైస్ మిల్లులకు సన్న రకం ధాన్యం రవాణా చేయాలో ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలోని రా రైస్ మిల్లర్ యజమాన్యు లతో సమావేశం నిర్వహించి సన్న రకం ధాన్యం కేటాయింపు కు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు సూచించాలని, ప్రభుత్వ నిబంధనలను ఒప్పుకున్న రైస్ మిల్లర్లకు మిల్లింగ్ కేటాయింపులు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు సన్న రకం ధాన్యం దిగుబడికి ముందుకు రాని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అవసరమైన గోదాములను సంసిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కట్టారు..వదిలారు మట్టితో కూడిన డ్రైనేజీ

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : మండల గ్రామ పంచాయితీ పరిధి లోని రెండోబైపాస్ సమీపంలో పదిహేను రోజుల క్రితం సీసీ పోశారు.కాని 3 సంవత్సరాల క్రితం డ్రైనేజి కట్టివదిలారు.అది కాస్త మట్టితో నిండి పూర్తిగా కూరుకుపోయింది.వర్షాకాలం వస్తే వర్షపు నీరు రోడ్డుపై ఆగి మోకాళ్లోతు ప్రవహిస్తుంది.గ్రామవాసులకు ఊరిలోకి వెల్లడానికి రవాణా ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి.వెంటనే మండల అభివృద్ధి అధికారి,పంచాయితిరాజ్ ఈఇ,సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించాలని ఎల్లారెడ్డిపేట గ్రామస్థులు కోరుతున్నారు.డ్రైనేజి మట్టిని తొలగించి లింక్‌ను కలిపితే నీటి ప్రవాహం తగ్గుతుందని ఎల్లారెడ్డిపేట గ్రామవాసులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

ప్రజాపక్షం / చందురి: పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి ని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించామని చందుర్తి ఎస్ఐ అంజయ్య అన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం విధుల్లో భాగంగా బ్లూకోల్ట్ సిబ్బంది ఆదివారం సాయంత్రం మండలం లోని మర్రిగడ్డ గ్రామం నుండి జోగాపూర్ వైపు వెళ్తుండగా మర్రిగడ్డ గ్రామ శివారు లో బహిరంగంగా మద్యం సేవిస్తున్న యువకుల వివరాలు సేకరిస్తున్న సందర్భంలో జోగాపూర్ గ్రామానికి చెందిన అమరబండ ప్రసాద్ అనే యువకుడు అక్కడకు చేరుకొని మద్యంలో కలుగజేసుకొని పోలీసుల తో వాగ్వాదానికి దిగి వారి ట్యాబ్ ధ్వంసం చేశాడు.బ్లూకోల్ట్ కానిస్టేబుల్ దిలీప్ ఫిర్యాదు మేరకు ప్రసాద్ పై కేసు నమోదు చేసి కోర్టుకి కి పంపాగా 14 రోజుల రిమాండ్ విధించిందన్నారు.సదరు యువకుడిపై గతం లో ఎస్సీ ఎస్టీ , హత్యాయత్నం,భూవివాదం వంటి మూడు కేసులున్నాయన్నారు.ప్రతినిత్యం ప్రజల కోసం పని చేస్తున్న పోలీసుల విధులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే చట్ట పరంగా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

## భూ భారతి పై అవగాహన కార్యక్రమం

ప్రజాపక్షం/చందుర్తి : ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం పై మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మండల తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.ధరణి తో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని, కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్ హాజరవుతారని అన్నారు. మండల రైతులు , రైతు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై సందేహాలను నివృతి చేసుకోవాలని కోరారు.

## చెరువులో మునిగి వ్యక్తి మృతి

ప్రజాపక్షం/ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామ చెరువులో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయిన సంఘటన చోటు చేసుకుంది. వ్యక్తి మృతదేహాన్ని సోమవారం గజ ఈతగాళ్లు వెలికి తీశారు. గ్రామానికి చెందిన మొహమ్మద్ రషీద్(45)కు భార్య, కూతురు, కుమారుడు కలరు. ఆదివారం అర్ధరాత్రి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో గల్లంతై ఉదయం నుండి గజ ఈతగాళ్ల సహాయక చర్యలు చేపట్టడంతో మధ్యాహ్నం చెరువులో రషీద్ మృతదేహం లభించగా, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాన్ని సిరిసిల్ల జిల్లా ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

ప్రజాపక్షం/ముస్తాబాద్ : ముస్తాబాద్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక టిప్పర్‌ను సోమవారం పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. నిందితుడు ముచ్చర్ల గ్రామానికి చెందిన చింతల శీనుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై నిరంతర నిఘా ఉంటుందని హెచ్చరించారు. అనుమతుల్లేకుండా ఇసుక రవాణా చేపట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గణేష్ అన్నారు.

# రైతు మహోత్సవ సభకు తరలి వెళ్లిన రైతులు

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ లోని గిరిరాజ్ కళాశాలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహోత్సవ సభకు భారీగా ప్రజలు, రైతులు, కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ మేరకు ఎడపల్లి మండల నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు బస్సులు కార్లు బైకులపై రైతు మహోత్సవ సభకు వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, రైతులు మాట్లాడారు. నిజామాబాద్‌లో నిర్వహిస్తున్న రైతు మహోత్సవ సభకు రైతులు భారీగా తరలి వెళ్లడం జరిగిందని, మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవంలో వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు హాజరై వారు పండించిన ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచి, సహజ సిద్ధమైన పద్ధతులలో పంటల సాగు, ఆధునిక యాంత్రీకరణ వినియోగం, ఆధునాతన వంగడాలు, పసుపు ఆధారిత ఉత్పత్తులు, పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు తదితర అంశాలకు సంబంధించి సుమారు 150వరకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారని, అలాగే సాగు రంగానికి ఉపయోగించే ఆధునాతన యంత్రాలు, పరికరాలు, మేలు రకం విత్తనాల స్టాల్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెల్పడంతో దీనిపై అవగాహన కోసం, వ్యవసాయంలో తమకు ఉపయోగకరంగా ఉంటుందని సభకు తరలి వెళ్లడం జరిగిందన్నారు.



## జిల్లాలో నమోదవుతున్న అత్యధిక ఉష్ణోగ్రతలు

ప్రజాపక్షం/ఎడపలి: ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలు జనాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆందోళన మరింత తీవ్రం అవుతుంది. సోమవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో ఉదయం 10గంటల నుంచే ఎండలు దారెత్తించాయి. డీ హైడ్రేషన్ బారిన పడకుండా ద్రవపదార్థాలు, నీరు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## బార్దన్ కోసం వెళ్లే ఎక్కడైన అమ్ముకొండంటున్నారు

ప్రజాపక్షం/ఎడపల్లి: వరిపంట కోత కోసి 20రోజులవుతున్నా సొసైటీలో ధాన్యం సంచులు ఇవ్వడం లేదని బార్దన్ కోసం వెళ్లే ధాన్యాన్ని ఎక్కడైనా వెళ్లి అమ్ముకోండని సొసైటీ సిబ్బంది చెబుతున్నారని అంబం గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు. తమ గ్రామానికి కేటాయించిన పెంటాకలాన్ సొసైటీకి తాము వెళ్తే చిన్న చూపు చూస్తూ సొసైటీకే ఎందుకు అమ్ముతున్నారు. బయట అమ్ముకోండని సొసైటీ సిబ్బంది ఉచిత సలహాలు ఇస్తున్నారని ఆరోపించారు. గత ఐదు రోజుల క్రితమే ధాన్యాన్ని సంచుల్లో నింపి పెట్టినా లారీలు లేకపోవడంతో అక్కడి నుంచి వాటిని తరలించడం లేదని, ఎండలకు సంచులు పగిలిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో గోనె సంచులు సరఫరా చేసే విధంగా చూడాలని, అలాగే ఏరోజుకా రోజు మిల్లులకు ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఆలయంలో లలితా సహస్రనామ కుంకుమార్చన

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు, గౌడ సంఘం సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉదయం 10గంటలకు ఆది శంకరాచార్య భగవాన్ నామ సంకీర్తన మండలి ఆధ్వర్యంలో నిర్వహించబోయే కుంకుమార్చన కార్యక్రమానికి మండల కేంద్రంలోని సుహాసినిలు, మహిళలు, యువతులు పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించాలని, అలాగే కుంకుమ పూజా సామాగ్రి ఆలయ నిర్వాహకులే పంపిణీ చేస్తారని తెలిపారు.

## ఆలయం వరకు వాహనాలు బంద్

ప్రజాపక్షం/ధర్మపురి: ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయం వద్దకు భారీ వాహనాల రాకపోకలను సోమవారం నుండి అధికారులు నిషేధించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి క్షేత్రానికి నిత్యం వేలాదిగా భక్తులు గోదావరి నది స్నానాలు, అనంతరం స్వామివారి దర్శనానికి వస్తుండగా తాము వచ్చిన కార్లు, జీపులు, ఇతర భారీ వాహనాలను ఆలయం ముందు వరకు తీసుకువస్తుండడంతో ఇతర భక్తులు, స్థానిక వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విషయాన్ని ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ట్రస్ట్ బోర్డు సభ్యులు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే అడ్లూరి వాహనాలను ఆలయం వరకు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని పుర కమిషనర్ రాజశేఖర్‌ను ఆదేశించారు. దీంతో ఆలయానికి వెళ్లే మూడు ప్రధాన రహదారులపై అడ్డుగా పైపుల ఏర్పాటుతో పాటు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి వాహనరాకపోకలను నిషేధించారు. ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానికుల వాహనాలతో పాటు నీటి ట్యాంకర్లు, అంబులెన్స్ ఇతర అత్యవసర వాహనాలకు మినహాయింపు ఉంటుందని భక్తులందరూ సహకరించాలని వారు కోరారు.



## పాఠశాలల్లో ముందస్తు బడిబాట

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని అంబం (వై), నెహ్రూ నగర్, కుర్నాపల్లి, ఠాణాకలాన్ గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సోమవారం నుంచి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో బడి ఈడు పిల్లలు ఎంతమంది ఉన్నారని గుర్తించి వారి వారి ఇండ్లలోకి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల కలిగే లాభాలు, విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలను గుర్తించి పాఠశాల ఉపాధ్యాయుల బృందం వివరించారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత భోజన సౌకర్యంతో పాటు పాఠ్య పుస్తకాలను, దుస్తులను అందచేస్తుందని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించారని, ఈ అవకాశాలను గ్రామస్తులు వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి, ప్రైవేట్ పాఠశాలలను వెళ్లకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల వైపు మళ్లించి పాఠశాల అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని రక్షించాలి

ప్రజాపక్షం/బీర్‌పూర్: ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని హక్కులను రక్షించుకుందామని మాజీమంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పిలుపు మేరకు జై బాపు, జైభీమ్ సంవిధాన్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పత్రులను ప్రదర్శించారు. రక్షిద్దాం...రక్షిద్దాం....రాజ్యాంగాన్ని రక్షిద్దాం.. అంబేద్కర్ ఆలోచన విధానం అమలు చేయాలని, రాహుల్‌గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి జీవన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. జై, బాపు, జై భీమ్, జైసంధాన్ ఫ్లెక్సీలు ప్రదర్శిస్తు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నినాదాల చేస్తు డీజే పాటల మధ్య రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్ర చేపట్టారు. స్వాతంత్ర్య పోరాటం ఒక వైపు అయితే దేశ స్వాతంత్ర్యం ఒకవైపు అయితే దేశ స్వాతంత్ర అనంతరం ఈ భారత దేశ సమాజానికి మనకు కావలసిన హక్కు పౌర హక్కులను కల్పించే యబడే విధంగా రాజ్యాంగాన్ని మనకు అందించేసిన టువంటి నవభారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దు కష్టా సుఖాల్లో అండగాఉంటుమన్నారు . కాంగ్రెస్ అంటే జీవన్‌రెడ్డి జగిత్యాల అంటే జీవన్‌రెడ్డి అనేలా అభివృద్ధి చేసిప్రజల గుండెల్లో నిలిచారని నాయకులు అన్నారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల టీఆర్ఎస్‌కు అధికారం ఇస్తే తెలంగాణ ఆకాంక్షలు విస్మరించారని, అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉంటే ఏ హోదా అవసరం లేదన్నారు. కమ్యూనూర్ వంతెన తాన ఆలోచన విధానం జగిత్యాల నియోజకవర్గానికి ఉత్తర ద్వారంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుపురి సుభాష్‌యాదవ్, మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, కొల్వాయి సింగిల్ విండో చైర్మన్ నవీన్‌రావు, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసి మక్క శంకర్, మాజీ ఎంపీపీ గుడిసే జితేందర్‌యాదవ్, రాంచంద్రరెడ్డి, మహంకాళి రాజన్న, నరసింహులు, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, తిరుపతి, లక్ష్మణ్, అఖిల్, అభిలాష్, మల్లారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ జోగిరెడ్డి , పాల్గొన్నారు.

## రాజారాం పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్

ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాజారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ కార్యక్రమంతో పాటు బడిబాట కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ హర్యానా రాష్ట్రాల అధికారిక చిహ్నాలు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు తదితర వివరాలను చార్టులు, ఫ్లకార్డుల రూపంలో విద్యార్థులకు వివరించారు. అనంతరం ముందస్తు బడిబాట కరపత్రం ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధు శ్రీకాంత్, ఉపాధ్యాయులు బండారి సతీష్, శ్వేతారాణి, కృష్ణ పాల్గొన్నారు.

## 7రోజుల బాబుకి ఏ పాజిటివ్ రక్తదానం

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్: జగిత్యాల మాతాశిశు హాస్పిటల్‌లో సుమలత చింతకుంట కుమారుడు జన్మించిన వెంటనే ప్లేట్లెట్స్ తక్కువ గా ఉండడంతో 7 రోజుల బాబుకి రక్త అవసరం అని చింత సుధీర్‌కి సమాచారం అందిన వెంటనే తమ తోటి డోనర్ అయినా కోరుట్ల వాసి సమాజసేవలో ముందుండే బి బాలరాజు ఒక్క ఫోన్ కాల్‌తో కోరుట్ల నుండి జగిత్యాలకు వచ్చి తన అమూల్యమైన ఏ పాజిటివ్ ఆర్డిబి రక్తాన్ని దానం చేసి మానవత్వం చాటుకున్నారు. తన పెండ్లీ రోజు సేవ చేసే భాగ్యం కలిగించిన ఆ భగవంతున్ని దయతో బాబు క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. రక్తదానం మహా ప్రాణదానం అని ప్రతి 18 సంవత్సరాలు నిండిన యువత తప్పక రక్తదానం చేయాలని చింత సుధీర్ కోరారు.

## నృసింహుడిని దర్శించుకున్న ఆర్‌టిసి జెటిసి

ప్రజాపక్షం/ధర్మపురి: జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారిని సోమవారం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ చిదుర రమేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జెటిసి రమేష్‌ను ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ స్వామివారి శేషవస్త్రంతో సన్మానించి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జగిత్యాల జిల్లా ప్రథమ అధ్యక్షులు పుల్లూరి సత్యనారాయణ, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ చిదుర సురేష్ పాల్గొన్నారు. అలాగే మంచిర్యాల జిల్లా జడ్జి శ్రీమతి నాగూరి అర్పిత ధర్మపురి లక్ష్మి నృసింహ స్వామిని దర్శనం చేసుకుని కళ్యాణంలో పాల్గొని తదనంతరం కార్యాలయానికి వచ్చి అన్నదానం సంబంధించిన వివరాలు తెలుసుకుని అన్నదానం కొరకు ఐదువేల రూ.లు అందించారు. రవీందర్ లడ్డు ప్రసాదం సర్టిఫికేట్ అందజేశారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/మల్లాపూర్ :రైతుల సౌకర్యార్థం ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత అన్నారు. అదే విధంగా ముత్యంపేట సహకార సంఘం ఆధ్వర్యంలో రాఘవపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరం చంద్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్, పిఎసిఎస్ సీఈవోలు పొదం భూమేష్, రమేష్, పిఎసిఎస్ జిల్లా డైరెక్టర్ తక్కళ్ల నరేష్ రెడ్డి, నాయకులు కొమిరెడ్డి విజయ్, లక్ష్మారెడ్డి, ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ప్రజాపక్షం/ధర్మపురి: నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి తగిన మద్దతు ధర పొందాలని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి రైతులకు సూచించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పిఏసిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కమలాపూర్, నాగారం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ధర్మపురి తహశీల్దార్ కృష్ణ చైతన్యతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలతో 17శాతం తేమతో ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి క్వింటాలుకు గ్రేడ్ ఏ రూ.లు 2320, సాధారణ రకం రూ.లు 2300 పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంల్లో పెరుమాండ్ల ఎల్లాగౌడ్, కుమ్మరి రవి, రఫియొద్దీన్, లక్ష్మణ్, గడ్డం భాస్కర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రూపు రమేష్, కొమురెల్లా రెడ్డి మల్లేశం, లచ్చయ్య, శంకరయ్య, ఏఈవో సమత, పిఏసిఎస్ సీఈవో రాజేష్ రైతులు పాల్గొన్నారు.